# గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఎ. రామలింగేశ్వరావు

## సివిల్ రివిజన్ పిటిషన్ నెం. 105/2015

**ఉత్తర్వు:**

జూనియర్ సివిల్ జడ్జి, రామన్నపేట కోర్టులోని ఓ.ఎస్.సంఖ్య. 95/2009 కేసులోని వాది, ఈ కేసులో పిటిషనరు.పంతంగి గ్రామము,చౌటుప్పల్, నల్గొండ జిల్లాలో సర్వే నెంబరు.260/5 లో గల ఎ1–31 గుంటల భూమిని గూర్చి, ఆమె ఇంజక్షన్ ఉత్తర్వు కొరకు ప్రతివాదికి వ్యతిరేకముగా సూట్ ను దాఖలు చేసెను.

ఆమెను క్రాస్ ఎగ్జామిన్ చేసిన తరువాత, ప్లెయింట్ షెడ్యూలు ఆస్తికి సంబంధించిన తూర్పు వైపు గల సరిహద్దు విషయములో తప్పుగా చెప్పినట్లు గ్రహించినది. అట్టి తూర్పు వైపు సరిహద్దుకు ప్రత్యామ్నాయము కొరకు ఐ.ఎ.సంఖ్య.101/2014లో మనవి చేసెను. అట్టి అప్లికేషన్ ను తేది.13-11-2014 నాడు జారీ చేసిన ఉత్తర్వులో జూనియర్ జడ్జి, రామన్నపేట, కొట్టివేసిరి., అట్టి ఉత్తర్వును సవాలు చేస్తూ, ప్రస్తుత సివిల్ రివిజన్ కేసు దాఖలు చేయబడినది.

పిటిషనర్ , ప్రతివాది తండ్రి యొక్క సోదరుని భార్య.ఆమె ఎ1–31 గుంటల భూమి సర్వే నెంబరు. 260/5లో, పతంగి గ్రామము, చౌటుప్పల్ లో ఉన్నదని, దానికి తానే సంపూర్ణాధికారము గల యజమానురాలినని, ఆ భూమి తన భర్త పేరున ఉన్నదనియు, ఆమె భర్త వీలునామా వ్రాయకుండా 2000 సంవత్సరములో చనిపోయెనని పేర్కొనెను.ప్రతివాది, వాది యొక్క నిరక్షరాస్యతను, ఆమె ముసలితనమును అలుసుగా తీసుకొని, అట్టి ఆస్తిని ఆక్రమించాలని చూచుచుండగా, వాది శాశ్వత ఇన్ జంక్షన్ కొరకు సూట్ దాఖలు చేసెను. ఆ సూట్ లో, 'ఏ' షెడ్యూల్ ఆస్తికి గల తూర్పువైపు సరిహద్దును "గట్టు రామచంద్రారెడ్డికి చెందిన భూమి" అని చెప్పబడినది.ఇప్పుడు అట్లు చెప్పబడిన వివరమునకు ప్రత్యామ్నాయముగా "భీమిడి నర్సిరెడ్డి, తండ్రి పేరు మల్లారెడ్డి" (ప్రతివాది) గా మార్చవలెనని కోరెను. ఆమె చదువు కోనందుననూ, ముసలితనము వలననూ, సూట్ దాఖలు చేయు సమయమున ఆమె సరియైన సమాచారము ఇవ్వలేకపోయినదనీ , ఆమె సూచించిన సవరణ చేయుట వలన ప్రతివాది కేసుకు ఎటువంటి నష్టము జరగదని వేడుకోనెను.ప్రతివాది దాఖలు చేసిన కౌంటరులో (ఎదురు ప్రమాణ పత్రము) ఈ విధముగా చేసిన వ్రాతపూర్వక వివరణ ( రిటన్ స్టేట్ మెంట్) లో తప్పుడు సరిహద్దులను సూట్ లో పేర్కొనిరని మరియు ప్రస్తుత అప్లికేషన్ ను వాది యొక్క క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి అయిన తరువాత దాఖలు చేసిరని తాను పేర్కొనెనని వాదించెను.సూచించబడిన సవరణను ఆమోదించినచో,

ప్రతివాది యొక్క రక్షణకే ఆటంకము వాటిల్లుననీ, అతని హక్కులకు భంగము కలిగి, అతడు ఈ కేసులో రక్షణను కోల్పోవుననీ, అట్టి కారణముతో ట్రయల్ కోర్టువారు అప్లికేషన్ ను కొట్టివేసిరి.

ప్రస్తుతము తూర్పువైపు సరిహద్దుకు ప్రత్యామ్నాయముగా వాది సరియైన వివరములు తెలుపగోరెను.వాది యొక్క క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి అయిన తరువాత అప్లికేషన్ దాఖలు చేసినప్పటికీ, అట్టి సవరణ ప్రతివాది యొక్క కేసుపట్ల ఏ విధముగా పక్షపాత ధోరణి కలిగించునో తెలియకున్నది. ప్రతివాది, వాది యొక్క భర్త యొక్క సోదరుని కుమారుడు. వాది యొక్క భర్త 2000 సంవత్సరములో చనిపోయినందున , ఎ1-31 గుంటల భూమిని స్వాధీనము చేసుకొనే హక్కును కోరుచున్నది.

పిటిషనర్ తరపు న్యాయవాది తన కేసుకు ఆసరాగా, సజ్జన్ కుమార్ వర్సెస్, రామ్ కిషన్, ఉషాదేవి వర్సెస్ రిజ్వాన్ అహ్మద్ *మరియు ఇతరులు, సురేందర్ కుమార్ శర్మ వర్సెస్, వి. మఖాన్ సింఘ్, రేవజీతు బిల్డర్స్ అండ్ దేవలపర్స్ వర్సెస్ , నారాయణ స్వామి మరియు కుమారులు మరియు ఇతరులు , మరియు అల్లము నాగరాజు మరియు ఇతరులు వర్సెస్, వి. కట్టా జగన్ మోహన్ రెడ్డి మరియు ఇతరులు, కేసులలో ఇచ్చిన తీర్పులపై* ఆధార పడెను.మరో వైపు, ప్రతివాది తరపు న్యాయవాది తన కేసుకు ఆసరాగా, నార్నే ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వర్సెస్ , వి. ఎన్. గోపాల్ నాయుడు అండ్ రాజ్ కుమార్ గురవారా *(మృతుడు ) చట్టపరమైన వారసులు వర్సెస్ వి.ఎస్.కె. సర్ వాగి అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, మరియు ఇంకొకరు, కేసులలో జారీ చేయబడిన తీర్పులపై ఆధారపడెను.*

ప్రస్తుత కేసును పరిష్కరించుటకు పై కేసులలోని వివరణాత్మక పరిశీలనా నిష్పత్తితో అవసరము లేదని ఈ కోర్టు యొక్క అభిప్రాయము ప్రస్తుత కేసులో వాది సూట్ దాఖలు చేయునప్పుడు సరిహద్దు గూర్చి సరియైన వివరణ ఇవ్వలేకపోవుట వలన ఆమె తూర్పువైపు సరిహద్దుకు తప్ప, మరే ఇతర సరిహద్దులకు మార్పును కోరలేదు.వాది యొక్క క్రాస్ఎగ్జామినేషన్ పూర్తి అయిన తరువాత అప్లికేషన్ దాఖలు చేయబడినప్పటికీ, వాది, ప్రతివాదుల తరపున సాక్ష్యాధారములు, రుజువులు ఇంకనూ పరిశీలించి, విచారణ పూర్తి చేయవలసి ఉంది.ఈ పరిస్థితులలో, ప్రతివాది కేసు పట్ల పక్షపాతము చూపెదరని తీర్మానించ తగదు.

ప్రతీ కేసును అందలి వాస్తవాల వెలుగులో ప్రత్యేకించి చూడవలెను.ప్రస్తుత కేసులో వాది, 2000 సంవత్సరము నుండి స్వాధీన హక్కును కోరుచున్నది. ఆమె కేసును సూటులో స్థిర పరచుకొనవలెను.కాబట్టి, వాది దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేయుట సరియైనది కాదు. మరియు చట్టరీత్యా తగదు.

ఆ ప్రకారముగా, సివిల్ రివిజన్ పిటిషన్ ఆమోదించబడెను. ఐ.ఎ.సంఖ్య.101/2014

ఓ.ఎస్.సంఖ్య.95/2000లో తేది.13-11-2014 నాడు జారీ చేయబడిన ఉత్తర్వును రద్దు పరచడమైనది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులేదు.

దీని ఫలితముగా, ఇతర ఏమైనా పిటిషన్లు ఉంటే, అవి కూడా పరిష్కరించబడెను.

---

**A.** **రామలింగేశ్వర్ రావు, న్యాయమూర్తి**

**తేదీ: 16.11.2015కేఏ**